

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## కండలేరులో 60.400 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి 23, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 60.400 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 150 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 300 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1440 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1890 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## పార్టీ బలోపేతంపై
# మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే సమాలోచన



**నెల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ది శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవిలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం నెల్లూరులోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఎంపీ వేమిరెడ్డి దంపతులకు మంత్రి దంపతులు సాదర స్వాగతం పలికారు. అనంతరం కోవూరు నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు.

## కలెక్టర్‌చే జాతీయ బాలికా దినోత్సవం పోస్టర్ విడుదల



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 24, ప్రభాతవార్త** శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్‌లో జి ల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతులు మీ దుగా జాతీయ బాలికా సంరక్షణ దినోత్స వం సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన ఫోస్టర్స్‌ను విడుదల చేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారిని బి. హేనా సుజున, అరుణ బాలల సంరక్షణ అధికారి బి. సురేష్ పాల్గొన్నారు.

## యువగళం స్ఫూర్తియాత్రను దిగ్విజయం చేయండి



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త :** 27న నిర్వహించే యువగళం స్ఫూర్తియాత్రను టిడిపి కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు.స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాలోకేష్ ప్రారంభించిన యువగళం కార్యక్రమం మూడేళ్ళు పూర్తి అయిన సందర్భంగా 27న పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి లోకేష్ ప్రతిష్టించిన 2000కిలో మీటర్ల స్థూపం వరకు నిర్వహించనున్నటుల పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపి, ఎమ్మెల్సీ లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర లీగల్‌సెట్ ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజకుమార్‌చౌదరి, టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**కావలి, జనవరి 24 ప్రభాతవార్త :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకవడం లో ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకోవాల ని పారిశుద్ధ్యంపై ప్రజలలో అవగాహన పెంచాల్సి న అవసరం ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్వహిస్తున్న స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి శనివారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఎంపిడిఓ రహీం స్వాగతం పలికారు. అనంతరం స్వచచ్ఛరథాన్ని పరిశీలించి స్వచ్ఛత ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని ఎమ్మెల్యేసూచించారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రహీం, టిడిపి మండల అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకటరావు, సీనియర్ టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్, బీమ రంగారావు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రామాయణ పోటీలో డా. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్ధులు ప్రతిభ



**చిల్లకూరు, జనవరి 24, ప్రభాతవార్త** విశ్వహిందూ పరిషత్ విద్యా వికాస సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రామాయణ పోటీలో డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రధమ స్థానంలో ఆర్ వెంకట జశ్వంత్, తృతియ స్థానం వై హేమంత్‌లు ప్రతిభ కనబరిచి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, పథకాలు అందుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు హరికృష్ణ తెలిపారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందానికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గవర్నర్ తేనేటి విందుకు
# మురళీ మోహన్ రాజుకు ఆహ్వానం



**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త** యువజ సమాజానికి తన కలం ద్వారా సందేశాలిస్తు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులుగా గత 19 సంవత్సరాల నుండి లాభాసేక్ష లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో కార్యక్రమాలు నిర్వహిస్తు అందరి మనన్నలు అందుకుంటున్న యువకవి రచయిత, మురళీమోహన్ రాజుకు ఈనెల 26 వ తేది విజయవాడలోని లోక్ భవన్ నందు జరిగే గవర్నర్ తేనేటి విందు కార్యక్రమానికి హాజరు కావాలని గవర్నర్ కార్యాలయం నుండి పిలుపు అందడం ఎంతో ఆనందంగా ఉందని రచయిత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత డాక్టర్ చీదరాల చెన్నయ్య అభినందనలు తెలిపారు. మురళీమోహన్‌రాజు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆయన కాంక్షించారు.

## ఎంఎల్‌సి బీదాను కలిసిన మనుబోలు బిసికుల ఐక్య వేదిక సభ్యులు



**మనుబోలు జనవరి 24 ప్రభాతవార్త** మనుబోలులోని బిసి కులస్తుల ఐక్యవేదిక సభ్యులు శనివారం నాడు జిల్లా బిసి నాయకులు ఎంఎల్‌సి మరియు టిడిపి నెల్లూరు జిల్లా అద్యక్షులు బీదారవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే అందజేసి శాలువాతో సత్కరించారు. తమను తాము పరిచయం చేసుకున్నారు. మండలంలో బిసిల సమస్యలపై స్పందించాలని సాయపడాలని వారు కోరారు. బీసీల అభ్యున్నతిపై తాను ఎప్పుడు అండగా ఉంటానని వారికి హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మనుబోలు మండల బిసి ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి ఇంటా సంతోషం

- సోమరాజుపల్లి లో 78 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ
- వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం
- సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన
- ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయల పనులు
- త్వరలో కోవూరు నియోజకవర్గంలో వీపీఆర్ నేత్ర సేవలు





**ఇందుకూరుపేట, జనవరి 24, ప్రభాతవార్త** సీఎం చంద్రబాబునాయుడు పాలనలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం ఇందుకూరుపేట మండలం సోమరాజుపల్లి గ్రామంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్, అలాగే 78 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో వారు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న వీపీఆర్ దంపతులకు టీడీపీ నాయకులు దేవిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్‌ను స్వచ్ఛ సర్వేక్షన్ మొబైల్ వ్యాన్‌ను, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికేన న్నారు. ప్రతి ఒక్కరి ముఖాల్లో సంతోషం కనిపిస్తోందని చెప్పారు. జిల్లాలో 190 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని, అన్ని ప్లాంట్ల నిర్వహణ కూడా వీపీఆర్ ఫౌండేషన్ చూస్తోంద న్నారు. అన్ని వాటర్ ప్లాంట్లు సమర్ధవంతంగా పని చేస్తున్నాయని చెప్పారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని 24 వాటర్ ప్లాంట్ లు పెట్టామని, అవసరమైన ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల వీపీఆర్ నేత్రను ప్రారంభించి గ్రామీణులకు కంటి పరీక్షలు చేయిస్తున్నామన్నారు. త్వరలోనే కోవూరులో కూడా ఈ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామానికి వీపీఆర్ నేత్ర బస్సు వస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయగిరిలో నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 17 వేల మందికి కంటి పరీక్షలు చేశామని, 9 వేల మందికి అద్దాలు అందించామన్నారు. నడవలేని ఎంతో మంది దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల అందించామని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సోమరాజుపల్లి గ్రామస్తుల కోసం ఏదైనా చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఈ రోజు 32 లక్షలతో పంచాయతీ భవనం, 32 లక్షలతో విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్స్యకార సేవలో పథకం కింద మత్స్యకారులకు 20 వేలు అందించారన్నారు. ట్రూ డౌన్ పేరుతో ప్రభుత్వం విద్యుత్ యూనిట్‌పై 13 పైసలు తగ్గించిందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వమన్నారు. ఇఫ్కో కిసాన్ సేజ్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు యువకులు తెలుగేదశం పార్టీలో చేరారు. వీరికి వేమిరెడ్డి దంపతులు టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర, ఎంఎస్‌ఎంఈ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి చంద్రబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో రాజీ పడొద్దు అధికారులకు
### మంత్రి నారాయణ దిశానిర్దేశం



**నెల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త-వైద్యం :** అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడొద్దని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు .ప్రజాసమస్యల పరిష్కారమే పరమావధిగా ముందుకు సాగాలని సూచించారు .నెల్లూరు లోని క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం శాఖల వారీగా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు .దొంతాలి డంపింగ్ యార్డులో వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ఉన్న అటవీశాఖ అడ్డంకులపై డీఎఫ్ ఓ తో చర్చించారు.సత్వరం పరిష్కరించి ఆటంకాలు తొలగించాలని ఆదేశించారు .అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ళ పనుల్లో వేగంపెంచాలని సూచించారు. జూన్ నాటికి పనులు పూర్తి చేసి అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇళ్ళు అందచేయాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ లో వస్తున్న అర్జీల పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు .పోలీస్, రెవెన్యూ,సివిల్ సప్లైస్ ,మైనింగ్ ,ఇరిగేషన్ శాఖల అధికారులతో కీలక అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేసారు. సమీక్షలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ,ఎస్పీ అజితా వేజెండ్ల ,జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ,ఆర్డీఓ అనూషా ,కమీషనర్ నందన్ ,డీఎఫ్ఓ మహబూబ్ బాషా ,టిడ్కో ఎస్సీ మహేష్ ,ఇరిగేషన్ శాఖ ఎస్సీ నాయక్ ,మైనింగ్ డీడీ శ్రీనివాసరావు ,సివిల్ సప్లైస్ ఏఎస్ఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో హుండి లెక్కింపు



**చిల్లకూరు, జనవరి 24, ప్రభాతవార్త** మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం ఆలయ ఛైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో 5 నెలల మూడు రోజులకు సంబంధించి హుండీ లెక్కింపు నిర్వహించగా 19, లక్షల 32 వేలు 115 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎంతగానో నూతన కమిటీ కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సుధీర్ బాబు, ఈవో కె నవీన్ కుమార్, కమిటీ సభ్యులు అన్న మునిశేఖర్, బాలాజీ, నాయకులు మేకల కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బెజవాడ పాపిరెడ్డి విగ్రహం ఏర్పాటుకు ఒకే
- ఎన్‌టిఆర్ విగ్రహం తరువాత చూద్దాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఎస్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం నాయకుల అంతర్గత సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గోన్నారు. నాయకులతో కార్యకర్తలతో పలు విషయాలు చర్చించారు. క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు మాట్లాడుతు గత సంవత్సరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీరు ఎన్‌టిఆర్ విగ్రహం బుచ్చిలో ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. అలాగే మాజీ ఎంపి, తెలుగుదేశం పార్టీలో దివంగత నేత ఎన్‌టిఆర్ తరువాత అంతటి గుర్తుంపు వున్న నాయకుడు బెజవాడ పాపిరెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఆయన ఎమ్మెల్యేకి దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే స్పందించిన ఆమె దివంగతనేత బెజవాడ పాపిరెడ్డి విగ్రహం మొదట ఏర్పాటు చేద్దాం అని చెప్పారు. మార్చిలో పార్టీ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా కోవూరులో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. బుచ్చిలో తరువాత చూద్దాం అని ఆమె చెప్పారు. బుచ్చిలో చాలా మంది బెజవాడ పాపిరెడ్డి శిష్యులు,అభిమానులు,తెలుగుదేశం నాయకులు సంతోషించారు.అయితే ఎమ్మెల్యే గత సంవత్సరం ఇచ్చిన హామి ప్రకారం ఎన్‌టిఆర్ విగ్రహం కూడా ఏర్పాటు చేస్తే ఎమ్మెల్యే పేరు నిలబడిపోతుందని పలువురు టిడిపినాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## పూర్తి సీసీ టీవీ కవరేజ్ నగరంగా నెల్లూరు : ఏఎస్పీ దీక్ష



**నెల్లూరు క్రైమ్, జనవరి 24, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నగర ఏఎస్పీ దీక్ష శనివారం రాత్రి చిన్నబజార్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పనితీరు, పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. చిన్నబజార్ పరిధిలోని మార్కెట్, మద్రాస్ బస్టాండ్, చాకలి వీధి, కలెక్టరేట్, విఆర్‌సి ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, ప్రజలు, వ్యాపారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉండే మార్కెట్లు, లాడ్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో లాడ్జీల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. నగర శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తులపై కఠిన నిఘా కొనసాగిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించి, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టౌన్ లోని అనుమానిత, శివారు ప్రాంతాల్లో విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల జియోట్యాగింగ్ చేపట్టి, పూర్తి సీసీ టీవీ కవరేజ్ కలిగిన నగరంగా నెల్లూరును అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. నేరాల నియంత్రణ, ఓపెన్ డ్రింకింగ్ అరికట్టడం, విజిబుల్ పోలీసింగ్ బలోపేతం, మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిబంధనలు, సమయాలు పాటించకుండా తెరిచి ఉన్న షాపులను మూసివేసి, యజమానులకు చట్టపరమైన సూచనలు చేశారు.

## కోళ్ల పందాల జూదరులపై దాడులు
### 9కార్లు,6 లక్షల 24,500 రూపాయలు స్వాధీనం
### సీఐ సురేంద్రబాబు



**కొడవలూరు, జనవరి 24 ప్రభాతవార్త:** డవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో జరిగిన కోళ్ల పందాల జూదరులపై పోలీసులు దాడులు నిర్వహించినట్లు కొడవలూరు సిఐ సురేంద్రబాబు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, రూరల్ డిఎస్పి నైతృత్వంలో 4 టీములుగా ఏర్పడి కోళ్ల పందాల జూదారుల పై దాడులు చేసి 54 మంది జూదరులను, 9కార్లు, రెండు ఆటోలు, రెండు బైకులు, 14 కోళ్ళు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6లక్షల 24,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కోళ్ల పందాల నిర్వహించిన నిర్వాహక్కులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని ఆయన అన్నారు.కోళ్ల పందాల జరుగుతున్న స్థావరాలను గుర్తించి ప్రజలు సమాచారం తెలియజేయలన్నారు. నెల్లూరు రూరల్ సీఐ, కొడవలూరు ఎస్సై కోటిరెడ్డి, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు పట్టణంలోప్రజలు చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త** ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం అందించి చోరీలపై నియంత్రణకు సహకరించాలని రూరల్, పట్టణ సీఐలు కిషోర్‌బాబు, శేఖర్‌బాబు అన్నారు. శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీసేస్టేషన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసివుండటాన్ని దొంగలు గుర్తించి చోరీలకు పాల్పడుతున్నారన్నారు. శనివారం వేకువన స్థానిక తూర్పువీధిలో గ ర్తుతెలియని వ్యక్తులు ఆయుధాలతో తిరుగుతూ తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీకి యత్నిస్తున్న దృశ్యాలు సీసీ పుటేజ్లో చూడడం జరిగిందన్నారు. దీనిపై పూరి స్థాయిలో విచారణ నిర్వహిస్తున్నామని త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. చోరీలను అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేసు న్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మనోజ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలు భయాందోళనలు** తూర్పువీధిలో శనివారం వేకువన గుర్తుతెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడేందుకు ఆయుధాలను ధరించి సంచరిస్తున్న సీసీ టీవీ ఫుటేజ్ల వీడియోలు శనివారం సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఆయుధాలతో తూర్పు వీధిలో సంచరిస్తున్న వీడియోలను చూసి స్థానికులు భయాందోళనకు లోనవుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు స్పందించి గస్తీని ముమ్మరం చేసి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా వృత్తివిద్యా శిక్షణా కేంద్రం సీనియర్ అధ్యాపకులు



**అనుమనముద్రంపేట, జనవరి24, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని గుడిపాడు క్లస్టర్‌లోని పెద్దబ్బీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా వృత్తివిద్యా శిక్షణా కేంద్రం సీనియర్ అధ్యాపకులు నటరాజన్ మూర్తి తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిక్షించారు. విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలను, నోటుపుస్తకాలను పరిశీలించారు. తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు సులభతరంగా ఎలా బోధించాలనే విషయంపై సలహాలు ఇచ్చారు. పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంటదారులకు సూచనలు చేశారు. అనంతరం గుడిపాడు లో జరిగే ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశానికి హాజరై ఉపాధ్యాయుల గ్యారెంటెడ్ ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి 100శాతం సాధించేందుకు తీసుకోవాలిసన విధానాలను వివరించారు. జాదూయి పిటారా ఉపయోగించడం, ఫ్లాష్ కార్డ్స్ ఉపయోగించడం, ఉపాధ్యాయులు క్లస్టర్ సమావేశాల్లో టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయడం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎం.జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే ఆత్మకూరులో మంత్రి పర్యటన



**ఆత్మకూరు, జనవరి24 ,ప్రభాతవార్త:** రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.ఆదివారం ఉదయం 9.30గంటలకు ఆత్మకూరులోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోని బైపాస్‌రోడ్డులో ఉన్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో కంచి పరమేశ్వర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్మించిన సరస్వతీదేవి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరిస్తారన్నారు. 10గంటలకు 1.80కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న క్రీడా వికాస కేంద్రం పనులకు భూమిపూజ చేస్తారని, మధ్యాహ్నం 12గంటలకు నెల్లూరుపాళెం సమీపంలో 1.40కోట్ల రూపాయలతో నిర్మించనున్న నగరవనం ప్రాంతాన్నిజిల్లా అటవీశాఖ, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలిస్తారన్నారు. మధ్యాహ్నం 3గంటలకు ఆత్మకూరు ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 39లక్షల విలువైన 67 చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని, అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశమై అభివృద్ధి పనులు, మౌళిక వసతులు , ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

## జాకీర్ మరణం తీరని లోటు



**నెల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త –వైద్యం :** పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలే మా కుటుంబ సభ్యులని, వారి కష్ట సుఖాల్లో తోడుంటమే మా బాధ్యతని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన 42, 43 క్లస్టర్ ఇన్‌చార్జి జాకీర్ నివాసానికి ఆమె వెళ్లారు. అక్కడ జాకీర్ చిత్రపటానికి పూలమాల వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు. జాకీర్ కేవలం ఒక క్లస్టర్ ఇన్‌చార్జి మాత్రమే కాదు, పార్టీ పట్ల ఎంతో నిబద్ధత, సేవాభావం కలిగిన మంచి మనసున్న నాయకుడు అని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే ఆయనను కోల్పోవడం పార్టీకి, మనందరికి తీరని లోటన్నారు. పుట్టెడు దు:ఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఆమె దగ్గరకు తీసుకుని ఓదార్చారు. మంత్రి మా కుటుంబం ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని, మీరు ఒంటరి వారు కాదని, ఏ అవసరం వచ్చినామా తలుపులు తట్టవచ్చు అని ధైర్యం చెప్పారు. జాకీర్ తన కుటుంబం కోసం కన్న కలలను నెరవేర్చే బాధ్యత తమపై ఉందని, ముఖ్యంగా పిల్లల చదువు, భవిష్యత్తు, కుటుంబ బాధ్యతల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల హర్షం: ఒక నిబద్ధత కలిగిన కార్యకర్త మరణిస్తే, ముఖ్యమంత్రి కాల్ ద్వారా పరామర్శించడం మంత్రి స్వయంగా అంతిమ యాత్రలో పాల్గొనడం, మంత్రి సతీమణి స్వయంగా వారి ఇంటికి వచ్చి, కుటుంబంలో ఒకరిలా కలిసి ఓదార్చడం రమాదేవి ఉదార స్వభావాన్ని మంచి మనసుకు నిదర్శనమని స్థానికులు, పార్టీ శ్రేణులు కొనియాడారు. ఈ పరామర్శ, కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, జాకీర్ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్ నిర్మించిన పూర్వ విద్యార్థులు



**ఉదయగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని అల్లూరి రామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు(1991, 92) పదవ తరగతి విద్యార్థులు కిచెన్ షెడ్ నిర్మించి అందజేశారు. సుమారు 60 వేల రూపాయల వ్యయంతో ఈ షెడ్ నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారం అందించడం ఒక మంచి సంప్ర దాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్మరి విజయమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి



**నెల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త –వైద్యం :** విజయమ్మ మాతృమూర్తి మృతి పట్ల రమాదేవి గారి ప్రగాఢ సంతాపం. విజయమ్మ కుటుంబానికి అండగా ఉంటామన్న రమాదేవి. మాతృవియోగం పొందిన విజయమ్మను ఓదార్చిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి.బంగారమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి: కొమ్మరి విజయమ్మ కుటుంబానికి రమాదేవి భరోసా.3వ డివిజన్ అధ్యక్షురాలు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కొమ్మరి విజయమ్మకు మాతృవియోగం కలిగింది. నగరంలోని 3వ డివిజన్, జాకీర్ హుస్సేన్ నగర్‌లో నివాసం ఉంటున్న విజయమ్మ తల్లి బంగారమ్మ ఇటీవల వృద్ధాప్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారి సతీమణి రమాదేవి శనివారం వారి నివాసానికి చేరుకున్నారు.ముందుగా బంగారమ్మ గారి చిత్రపటానికి రమాదేవి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం పుత్రశోకంతో ఉన్న కొమ్మరి విజయమ్మను, వారి కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి ఓదార్చారు. తల్లిని కోల్పోవడం అనేది ఏ బిడ్డకైనా తీరనిలోటని, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు...మంత్రి నారాయణ గారి కుటుంబం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని విజయమ్మ కుటుంబ సభ్యులకు రమా దేవి భరోసా ఇచ్చారు. బంగారమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ప్రార్థించారు..ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నేతలు మరియు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొండ బిట్రగుంటలో రథసప్తమికి ఏర్పాట్లు పూర్తి

**బిట్రగుంట జనవరి 24 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రథసప్తమిని పురస్కరించుకొని సప్త వాహన సేవలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు జరిగే ఈ వాహన సేవలో భక్తులు క్రమశిక్షణతో పాల్గొని స్వామివారిని దర్శించి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## రైల్లో నుంచి జారిపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట జనవరి24, ప్రభాతవార్త;** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి తెట్టు రైల్వే స్టేషన్ ల మధ్య దిగువ లైన్ లో కిలోమీటర్ 234/24 పోస్టుల మధ్య సుమారు 23 రోజుల క్రితం రైలు నుండి జారిపడి సుమారు 3540 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి మరణించడం శనివారం గుర్తించడం జరిగిందని కావలి జి ఆర్ పి పోలీసులు తెలిపారు. .మృతి చెందిన వ్యక్తి గ్రీన్, రెడ్, పసుపు రంగుల పెట్టెల డిజైన్ కలిగిన తెల్లని అర చేతుల చొక్కా, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. కావలి జి ఆర్ పి ఎస్ ఐ వెంకట రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** పట్టణంలో దొంగతనాలు, ఆస్తి నేరాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గూడూరు 1వ పట్టణ పోలీసులు కోరుతున్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మీ ప్రాంతంలో ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మీరు ఊరికి వెళ్లేటప్పుడు లేదా ఇళ్లకు తాళం వేసి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించండి. దీనివల్ల పోలీసు గస్తీ పెంచడానికి వీలవుతుందన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విలువైన బంగారం, వెండి వస్తువులను, భారీ నగదును బీరువాల్లో ఉంచవద్దు. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం శ్రేయస్కరం అన్నారు. ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజం సాధ్యమని, అప్రమత్తంగా ఉండండి – సురక్షితంగా ఉండండి.. అంటూ పోలీసులు ఆటో ద్వారా గూడూరు పట్టణంలో మైక్ ద్వారా తెలియజేసారు.

## నిమ్మరైతుకంట (క)నీటిచమ్మ



**కలిగిరి, జనవరి24, ప్రభాతవార్త;** పొగాకు, పత్తిపంటలనే వాటి ధరలను బట్టి తెల్ల బంగారమని,పొగాకును బంగారంఅని రైతులు పిలుచుకుంటారు. ఎందుకంటే రైతుకష్టపడినా మార్కెట్లో అధిక ధరపలికితే ఆ ధరలనుబట్టి అలా పిలుచుకుంటారు. ఇక మన రాష్ట్రంలో (మంచినిమ్మ)కు కూడా సందర్భాన్నిబట్టి పాడె ఆవు అంటూ సంబోదిస్తారు. ఎందుకంటే పాడె ఆవు ఎక్కువ రోజులు ఆదాయం వస్తుంది. అదేక్రమంలో నిమ్మతోటను 5సంవత్సరాలు పెంచి పోషిస్తే 5సంవత్సరాల తరువాత ఆచేనే రైతును కాపాడుతుంది అనే నమ్మకం నిమ్మతోటను రైతు జాగ్రత్త చూసుకుంటే నిమ్మతోటఆ రైతుకుటుంబాన్ని పోషి స్తుందంటారు. అలాంటి నిమ్మతోటను రైతు కంటిలో పెట్టుకొని కాపాడుతున్నా ధరలు లేక, కాయలు కొనేవారులేక, కోసిన ధరలు లేక తోటల్లోనే నిమ్మకాయలు రాలిపోతున్నాయి. అది చూసిన రైతు చేనుకాడకూర్చొని కన్నీరు పెట్టు కుంటున్నారు.ఇది సీజన్ కాకపోయినా ప్రతి సంవ్సరం ఈ సీజన్లో నిమ్మకాయలబస్తా (1000)కాయలు లేదా లూజుబస్తా(50)కెజీలు రు1000లు తక్కువలో తక్కువ 7,8వందలైనా పలికేది. దీనితో కాయలు కోసిన కూలీలుపోనూ 5,6వందలు రైతుచేతిలలో పడేది. ఒక్కోసారి కొంత మెరుగైన ధరలుసైతం పలికేవి. దానితో రైతుపెట్టుబడి పెట్టినా సంతోషిచేవాడు. కానీ ఈ సంవత్సరం డిసంబర్ మాసంనుండి ధరలు పతన మైనాయి.ప్రస్తుతం పండుకాయలు కొనే నాదుడే కరువైనాడు. పచ్చికాయలుగా ఉంటే ఫిబ్రవరి మాసం నుండైనాధరలు వస్తాయిలే అనే ఆశ రైతుల్లో ఉండేది.కానీ చెట్లపై ఉన్నకాయలు అధికశాతం పండి పోతున్నాయి. కోసి మారె క్టుకు వేద్దామంటే కోసిన కూలీలుకూడా రావడం లేదు.లేదా వదిలేద్దామా అంటే చెట్లకి ఒద పడిన కాయల్ని వదిలేస్తే కాయకుళ్లి చెట్టుకు రోగాలు వస్తాయనే భయం ఏమి చేయాలో అర్ధంకాక రైతు తలపట్టుకు కూర్చు ంటున్నాడు. కాయలు కొయ్య లేదని వాటి పెట్టుబడుల విషయంలో తగ్గిస్తే క్రాపు రాదు.చేతికి వచ్చి న నిమ్మకాయలకు ధరలులేక,పెట్టుబడులు తగ్గక పోవడంతో ఏమి చేయాలో దిక్కు తోయని పరిస్తితిలో పా పం నిమ్మరైతు కొట్టుమిట్టాడుతున్నాడు.వచ్చే నెలలోనైనా నిమ్మరైతు ఆశలు గట్టెక్కుతాడో లేదోచూడాలి మరి.

## విద్యార్థులకు యుటిఎఫ్ ఆర్ధిక సహాయం



**చేజర్ల జనవరి 24 ప్రభాతవార్త;** చేజర్ల మండలంలోని ముగ్గురు పేద విద్యార్థులకు ఉన్నత విద్య చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకూడదని మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థులకు ఆర్థిక సాయం యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌వి కండ్రిక గ్రామానికి చెందిన పుష్పలత ఇడుపుల పాయలో ట్రిబుల్ ఐటి విద్యను అభ్యసిస్తుంది . అలాగే బిల్లుపాడు గ్రామానికి చెందిన పృద్వి మనోహర్ ఇడుపుల పాయలో ట్రిబుల్ ఐటి విద్యను అభ్యసిస్తున్నాడు.మడపల్లి గ్రామానికి చెందిన స్వర్ణ డి పార్మసి నెల్లూరులో చేస్తున్నారని ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయాలు ఆర్థిక సహాయం యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. తహసిల్దారు మస్తానయ్య ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 వేల చొప్పున తన ఆర్థిక సహాయంగా అందజేశారు. గత పది సంవత్సరాల నుండి యుటిఎప్ శాఖ ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడంలో పలువురు వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు మస్తానయ్య, ఎంపిడిఓ కార్యాలయం ఏవో విజయలలిత, యుటిఎప్ మండల నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు పక్కదారి మళ్లిస్తే చర్యలు తహశీల్దార్



**కొడవలూరు,జనవరి24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగులకు, వృద్ధులకు ఐదు రోజులు ముందుగానే రేషన్ సరుకులు పంపిణీ చేయాలి, మిగిలిన వారికి యధావిధిగా అందజేయాలని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి డీలర్లకు సూచించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ దుకాణాల డీలర్లతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందించవలసిన రేషన్ సరుకులు ప్రతి రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయాలి,అవకతవకలు జరిగిన ప్రజలను ఇబ్బంది పెట్టినట్లైతే జిల్లా అధికారులకు తెలియపరిచి వారి ఉత్తర్వులు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి,డీలర్లు పాల్గొన్నారు.

## రక్తదానం సామాజిక బాధ్యత



**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని అమరావతి హాస్పిటల్ లో బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సన్నీ శెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం రక్తదాన విశిష్టతను తెలియజేస్తూ ముద్రించిన గుడ్డ సంచులను డాక్టర్ రమణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరం అవుతుందని మనం చేసే రక్తదానం వల్ల ఇంకొకరి ప్రాణం నిలపవచ్చని ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సారంగం శ్రీనివాసులు, మదనమేటి రమణయ్య, వాటంబేడు హరికుమార్, భాస్కర్ ప్రసాద్, సుధాకర్, శివకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** గూడూరు పట్టణ పరిధిలోని విఘ్నేశ్వరపురం సెక్టారులో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పట్టణ సీడీపీవో మెహబూబీ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలని, పిల్లలు బాల్యం నుంచే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తెలుసుకోవాలని సూచించారు. రక్తహీనత రాకుండా మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలికలు, ఎవరిని నమ్మకూడదని, అక్రమ రవాణా తరలింపుపై అవగాహన కలిగి ఉండాలని ఆమె వివరించారు. సూపర్‌వైజర్ చెంచు లక్ష్మిమ్మ, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలు, నిరక్షరాసులకు ఓటు హక్కు కల్పించాలి



**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం నామమాత్రంగా సాగుతుందని అధికారులు నిరక్షరాస్యలకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించాలని గూడూరు పట్టణానికి చెందిన బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ గౌడ్ కోరారు. గూడూరు పట్టణంలో బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కొత్త ఓటర్ నమోదు పూర్తిస్థాయిలో జరగడంలేదని గత సంవత్సర కాలంలో గూడూరు నియోజకవర్గంలో 871 ఓట్లు మాత్రమే నమోదు అయ్యాయని అధికారులు పేదలు నిరక్షరాస్యలకు ఓటుహక్కు గురించి తెలియజేసి అందరూ ఓట్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్లో అట్టహాసంగా జరిగిన స్పోర్ట్స్ డే ఉత్సవాలు



**చిల్లకూరు, జనవరి 24, ప్రభాతవార్త :** చిల్లకూరులోని శారద నగర్లో ఏర్పాటై ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 41వ స్పోర్ట్స్ డే ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సనత్ కుమార్, గౌరవ అతిథిగా చిల్లకూరు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎండి రావుఫ్ పాల్గొన్నారు. పాఠశ ాలలో విద్యార్థులతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారం భించారు. పాఠశాలలో ఇప్పటివరకు జరిగిన ఆటల పోటీలలో, వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులు అందరికీ బహుమతులు అందజేసారు. దేశభక్తి గీతాలు, స్కూప్ డ్రిల్, శారీ డ్రిల్, కరాటే, పిరమిడ్స్ వంటి అనేక కార్యక్రమాలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం విద్యను అందించడమే కాకుండా వారిలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేందుకే గత 41 సంవత్సరాలుగా మా పాఠశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీ నమశివాయం గారు, ప్రధానోపాధ్యాయులు శ్రీ సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## 50వ రోజుకి చేరిన గూడూరు జిల్లా దీక్ష



గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త : గూడూరును జిల్లా కేంద్రం చేయాలని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరుగుతున్న శిబిరం 50వ రోజు కొనసాగింది. పట్టణ ప్రజలు విద్యార్థులు పాల్గొని మద్దతు తెలియజేశారు. నిర్వాహకులు భారత్ వికాస్ పరిషత్ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల నాయుడు మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే గూడూరుకు ఎంతో గుర్తింపు ఉందని అన్ని వనరులు ఉన్న గూడూరు జిల్లా కేంద్రం చేయాలని కోరారు.

## ప్రభావంతో స్పందన



**కొడవలూరు,జనవరి24ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రజలు పడుతున్న విద్యుత్ సమస్యల పట్ల "స్తంభంకు కనెక్షన్ ఇవ్వాలంటే కలెక్షన్ ఇవ్వాలా" కథనం(ప్రభాతవార్త)లో శుక్రవారం ప్రచురించడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సమస్య పనులు చేపట్టారు. గ్రామ విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ విద్యుత్ సమస్య పనులు చేసాం, విద్యుత్ మెటీరియల్ కార్యాలయంకు రాగానే పూర్తి స్థాయిలో పనులు చేపడతామన్నారు. ప్రజల వద్ద ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ఆయన అన్నారు.ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఆయన తెలిపారు.ప్రభాతవార్తను స్థానిక ప్రజలు అభినందించారు.

## క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి





**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** బాలికలు హక్కులు విద్యా, సామాజిక అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని సీడీపీవో టి. శారద అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో శనివారం జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలిక బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. వివాహ వయస్సు 18 వచ్చిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోవడం వలన ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. తల్లిదండ్రులు కూడా పెళ్లీడు వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. మొదటి మహిళా ప్రధానమంత్రి అయిన ఇందిరా గాంధీ 1966వ సంవత్సరం జనవరి 24వ తేదిన ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజు జాతీయ బాలికా దినోత్సవం జరుపుకోవాలని సూచించారన్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 24 వ తేదిన ఈ కార్యక్రమం నిర్వమిస్తూనే ఉన్నామన్నారు. అనంతరం బాలికల చేత బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా, కోటేశ్వరి, సంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ, తదితరులు ఉన్నారు.

## వైసీపీ జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా మహేష్



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** వైసీపీ నెల్లూరు జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా కోవూరు మండలం వేగూరు గ్రామానికి చెందిన తోడేటి మహేష్‌ను నియమించారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మహేష్‌ను కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తనకు ఈ పదవి కట్టబెట్టేందుకు సహకరించిన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డికి, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రజిత్‌కుమార్‌రెడ్డికి అందుకు సహకరించిన కోవూరు మండల వైసీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు చొరవ ఇతరులకు స్ఫూర్తిదాయకం



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** కొమారి రెడ్డయ్య 6వ వర్థంతి సందర్భంగా రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నేతాజీనగర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాపరమైన వస్తువులు పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పడుగుపాడు టీడీపీ సీనియర్ నాయకుడు జెట్టి మదన్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లో శనివారం రెడ్డయ్య 6వ వర్థంతి సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్స్, పుస్తకాలు, పెన్స్, పెన్సిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కొమారి ప్రసాద్, ట్రస్టు డైరెక్టర్ కొమారి శంకరావులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం విద్యార్థుల కొరకు వీటిని క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు బి. రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు గుంజి శ్రీహరి, నేతలు వినోద్‌కుమార్ ,లక్ష్మి, మనోహర్, బాలకృష్ణ, దిలీప్, దస్తగిరి, తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి



**కోవూరుజనవరి24ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు ఎలవేళలా పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుం టున్నా మ న్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు కూడా పరిసరాల పరిశుభ్రతకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. అనం తరం సర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీ, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## తూర్పు పల్లిపాలెంలో పశు వైద్యశిబిరం



**పాటూరు(కోవూరు )జనవరి 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచాయతీ తూర్పు పల్లిపాలెం గ్రామంలో శనివారం లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ షబానా ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వ తేది వరకు ఈ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 245 గేదెలకు నట్టల నివారణ మందును అందించారు. వీటితో పాటు 100 గొర్రెలకు బొబ్బర్ల జబ్బు టీకాలు, 42 దూడలకు ఏలికపాముల మందు , 96 మేకలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా చలికాలంలో వచ్చే పలు వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో జేవీవో షేక్. కరిముల్లా , షేక్. షరీఫ్, పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## అభివృద్ధి భుజాన వేసుకున్న గిరిధర్ రెడ్డి

## ఒక్కరోజులో రూ.27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాప



**నెల్లూరు రూరల్,జనవరి24 ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ నియోజకవర్గం మరోసారి అభివృద్ధి దిశగా చారిత్రాత్మక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది. రూ.27 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న 240 అభివృద్ధి పనులకు స్థానిక ప్రజల చేతుల మీదుగా శంకుస్థాపనలు నిర్వహించడం ద్వారా నెల్లూరు రూరల్ రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలిచిందని ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. 33వ డివిజన్ తాతయ్య బడి వద్ద ఘన ప్రారంభం శనివారం 33వ డివిజన్ తాతయ్య బడి వద్ద జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో నగర ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, మునిసిపల్ కమిషనర్ వై.ఓ. నందన్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని అభివృద్ధి పనులకు శుభారంభం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ "రూ.27 కోట్లతో 240 అభివృద్ధి పనుల చారిత్రాత్మక ఘట్టంలో ప్రథమ పౌరుడిగా పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. ప్రజల అభ్యర్థనలే అభివృద్ధి పనులకు ఆధారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజల అవసరాలు, అభ్యర్థనల మేరకే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. గతంలో రూ.42 కోట్లతో 339 అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తిచేశామని గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో రూ.27 కోట్లతో చేపట్టిన 240 పనులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడెక్కడ 240 శంకుస్థాపనలు జరిగాయి? ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు రూరల్ పరిధిలోని వివిధ డివిజన్లు, కాలనీలు, గ్రామాల్లో ఒకేసారి శంకుస్థాపనలు జరిగాయి. ముఖ్యంగా – 33వ డివిజన్ – తాతయ్య బడి పరిసర ప్రాంతాలు ముత్యాలపాలెం, పెనుబర్తి, మాదరాజుగూడూరు నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, ఫుట్‌పాత్‌లు, వీధి దీపాల ఏర్పాటు పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, మౌలిక వసతుల అభివృద్ధి ఈ 240 పనులను స్థానిక ప్రజలే స్వయంగా శంకుస్థాపనలు చేయడం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి అనే వినూత్న విధానాన్ని అమలు చేశారు. 340 కోట్లతో కొనసాగుతున్న నెల్లూరు రూరల్ అభివృద్ధి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో ఇప్పటివరకు రూ.340 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. శ్రీధర్ అన్న చెప్పిన ప్రతి కార్యక్రమాన్ని భుజాన వేసుకొని నడిపిస్తున్న వ్యక్తిగా ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తు న్నముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి ఫరూఖ్, మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ వై.ఓ. నందన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీల నేతల విస్తృత పాల్గొనడం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మనుబోలు సికిందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు మన్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, స్థానిక కార్పొరేటర్ కరణం మంజుల, 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, జనసేన నాయకులు చింతలూరు సుందర్ రామిరెడ్డి, జమీర్, బీజేపీ నాయకులు రమేష్ రెడ్డి, అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాపూరు డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవంపై అవగాహన



**రాపూరు,జనవరి24ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ వి. హనుమంతయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఓటు యొక్క అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రశాంత ఎన్నికలు జరపాలని మతం, జాతీ, కులం, వర్గం భాషా లేద ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినిఓగించుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞను విద్యార్థినీ, విద్యా ర్థులతో చేయి ంచారు. వ్యాస రచన, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.కళాశాల ఆధ్యాపకులు వి.వి రమణా రెడ్డి, ఆర్.వసంత రావు, మల్లిఖా ర్జున రెడ్డి, పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీరో గ్యాప్ ర్యాలీని నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పురపాలక సంఘ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రజలకు బహిరంగ మలమూత్ర నిషేదం, సామూహిక మరుగుదొడ్లు, ప్రజా మరుగుదొడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం, వినియోగంపై అవగాహన కార్యక్రమం జీరో గ్యాప్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి పలు సూచనలు, సలహాలు కమిషనర్ తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## బాలికల చదువు సమాజానికి వెలుగు



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలంలోని మార్కండేయపురం పాఠశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎం పి. చెన్నక్రిష్ణయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. బాలికల చదువు సమాజానికి వెలుగు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు బాలబాలికలను అన్నిటా సమానంగా చూడాల్సిన అవశ్య కతను వివరించారు. అన్ని రంగాల్లో బాలుర కంటే బాలికలు ముందంజలో ఉంటున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు టి.రామక్రిష్ణారెడ్డి, విద్యాకమిటీ ఛైర్మెన్ కె.స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి జీవితంలో భాగం తహిసీల్దార్ కె.జయజయరావు



**కోట,జనవరి 24 ప్రభాతవార్త :** పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలని కోట మండల తహిసీల్దార్, కె.జయజయరావు అన్నారు.స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా శనివారం స్దానిక తహిసీల్దార్ ప్రాంగణంలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో జయజ యరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సమగ్ర శుభ్రత, ఆహ్లాదకర వాతావరణం, అందించేందుకు కృషి చేయాలన్నారు. శుభ్రతతోనే ఆరోగ్యం దాగుందని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహిసీల్దార్, మల్లికార్జు న్‌రావు,విఆర్‌ఓలు పాల్గోన్నారు.

## కొత్తపాళెం,జరుగుమల్లిల్లో పశు ఆరోగ్య శిబిరాలు



**కోట,జనవరి 24 ప్రభాతవార్త** : కోట మండలంలోని నెల్లూరుపల్లి, జరుగుమల్లి గ్రామాల్లో శనివారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా పశువైద్యాకారి షిరోజ్‌ఖాన్, మాట్లా డుతూ 75 దూడలకు నట్టల నివారణ,మందు తాగించడం జరిగిం దన్నారు.పశువులకు గర్భకోశ,3 పశువులకు చూడి పరీక్షలు,5, 200 జీవాలకు చికిత్సలు అందించడం జరిగిందన్నారు.గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు చక్కగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సచివాయలం సిబ్బంది పాల్గొని సేవలందించారు.

## ప్రతిష్టాత్మక బిహేవియర్ బేస్డ్ సేఫ్టీ అవార్డులను గెలుచుకున్న ఎస్ఈఐఎల్ ఎనర్జీ



**ముత్తుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, ఫోరమ్ ఆఫ్ బిహేవియరల్ సేఫ్టీ నుండి ప్రతిష్టాత్మక బిహేవియర్ బేస్డ్ సేఫ్టీ అవార్డులను గెలుచుకున్నట్లు శనివారం ప్రకటించారు. పూణేలో నిర్వహించిన 10వ వార్షిక జాతీయ బిబిఎస్ సమావేశంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, హెడ్ సునీల్ కుమార్ గుప్తా, బృందానికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఇందులో ప్లాటినం బెంచ్‌మార్క్ అవార్డు, లాంగ్‌టర్మ్ ఇంప్లిమెంటేషన్ సైట్ అవార్డు, బిబిఎస్ లీడర్‌షిప్ అవార్డు, బిబిఎస్ అబ్జర్వర్స్ సర్టిఫికేట్ అవార్డు ఉన్నాయి. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సిఈఓ జనమేజయ మహాపాత్ర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఈ ప్రతిష్టాత్మక బిబిఎస్ అవార్డులను అందుకోవడం మా సంస్థ అంతటా ప్రవర్తన ఆధారిత భద్రతను పొందుపరచడంలో మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. కార్యాలయంలో శూన్య హాని సాధించే దిశగా మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు, ఈ గుర్తింపు మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది. మా బృందానికి నా హృదయపూర్వక అభినందనలు, అని చెప్పారు. బిహేవియరల్ సైన్స్ యొక్క అనువర్తనంగా, పరస్పర ఆధారిత భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి, శూన్య హాని వైపు ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అత్యంత ప్రభావవంతమైన విధానాలలో ఒకటిగా బిబిఎస్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టిస్తూనే నమ్మకమైన, స్థిరమైన ఇంధన పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉంది. భద్రత, విశ్వసనీయత స్థిరత్వం దాని కార్యకలాపాల ప్రధాన అంశంగా, కంపెనీ భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడానికి దోహదపడుతూనే ఉంది. దాదాపు ఒక దశాబ్ద కాలంగా బిబిఎస్ పద్ధతులను కంపెనీ అమలు చేస్తోంది. భద్రతా నైపుణ్యంలో దాని నాయకత్వాన్ని బలోపేతం చేస్తోంది.

## రేపు ఎంవి రావు ఫౌండేషన్‌చే నేత్ర వైద్య శిబిరం

**పొదలకూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఎం.వి. రావు ఫౌండేషన్, రమేష్ ఐ కేర్ నేతృత్వంలో ఈ నెల 26వ తేది సోమవారం రిపబ్లిక్ డే కార్యక్రమాన్ని పుష్కరించుకుని పొదలకూరు మండలం బి. చెర్లోపల్లి గ్రామంలో జనవరి 26వ తేదీ నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు ఎం. సుధాకర రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోట పట్టణానికి చెందిన నెల్లూరు వాసన్ ఐ కేర్ నేతృత్వంలో కంటి వైద్య శిబిరం ఉచితంగా నిర్వహిస్తున్నట్లు సుధాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో నేత్ర సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా కంప్యూటర్ పరీక్షలు నిర్వహించి కంటిలో లోపాలను కంటి వైద్య నిపుణులు గుర్తిస్తారు. కంటిలో దృష్టిలోపం ఉంటే వారికి సగం ధరకే కంటి అద్దాలను పంపిణీ చేస్తారన్నారు. ఉచితంగా కంటి చుక్కలను మందులు పంపిణీ చేస్తారన్నారు. కంటిలో శుక్లాలు ఉంటే వారికి ఉచితంగా నెల్లూరు వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి వారికి నెలకు సరిపడా మందులు ఉచితంగా అద్దాలు అందజేస్తారని తెలిపారు. అందువల్ల ఈ అవకాశాన్ని పొదలకూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు బి చెర్లోపల్లి గ్రామస్తులు వృద్ధులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటిలో ఎలాంటి సమస్యలు ఉన్న ఈ వైద్య శిబిరంలో పాల్గొని చూపించుకోవాల్సిందిగా కోరారు.

## ఆర్టీసి డిపోలో ఘనంగా మెగా వైద్యశిబిరం



**కావలి, జనవరి 24 ప్రభాతవార్త :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురష్కరించుకొని కావలి ఆర్టీసి డిపో గ్యారేజ్ ప్రాంగణంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. స్థానిక రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసి ఈ శిబిరాన్ని డిపో మేనేజర్ ఆదినారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నిరంతరం విధుల్లో ఒత్తిడికి గురయ్యే ఆర్టీసి డ్రైవర్లు, సిబ్బంది తమ ఆర్యోంపై శ్రద్ధ వహించాలని సూచించారు. డ్రైవర్ల శారీరక దృఢత్వం ముఖ్యంగా కంటిచూపుపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. నెల్లూరుకు చెందిన మోదరన్ ఐ ఆసుపత్రి నిపుణులు 75మందికి కంటిపరీక్షలు నిర్వహించి వారిలో 12మందికి ఉచిత ఆపరేషన్లుకు సిఫారసు చేశారు. 26మందికి కంటి అద్దాలను సూచించారు. అనంతరం డెంటల్ ఆసుపత్రి డాక్టర్ బి.డానీ దినకర్ ఆధ్వర్యంలో 65దికి దంతపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఈశిబిరంలో బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మెన్ రవిప్రకాస్, ఉద్యోగసంఘం నాయకులు రఘునాథరెడ్డి, వెంకటేశ్వర్లు రమణయ్య, రాంబాబు, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 24 అజెండాలకు ఏకగ్రీవ ఆమోదం




**బుచ్చి జనవరి 24 ప్రభాతవార్త** బు చ్చిరెడ్డిపాళెం కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మొదట కమీషనర్ డి.బాలకృష్ణ అభివృద్ధి నివేదికను చదివి విని పించారు. అనంతరం సమావేశం వాడిగా వేడిగా జరిగింది. కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి ఒక గంట నీటి సరఫరా అదనంగా ఇవ్వాలని కోరగా అందుకు కమీషనర్ అంగీకరించలేదు. కేవలం బుచ్చిరెడ్డి పాళెం మున్సిపాల్టీలోనే ఉదయం 5గంటలు,సాయింత్రం 5 గంటలు ఇస్తున్నాం అని తెలిపారు. అందుకు తాళ్ళ వైష్ణవి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. అనంతరం వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు మున్సిపాల్టీలో సెప్టెక్ ట్యాంకు వాహనం మూలన పెట్టి ఉన్నందున పనికిరాకుండా పోతుందని అన్నారు.అందుకు స్పందించిన కమీషనర్ ఎస్‌సి కార్పోరేషన్ నుండి అది రావడం జరిగింది.దాని విషయం పరిశీలిస్తామని తెలిపారు. అలాగే ఫాగింగ్ మిషన్లు రెడీ చేయాలని కోరారు.అలాగే కౌన్సిలర్ షేక్ షాహుల్ పలు సమస్యలపైన ప్రశ్నించారు. వార్డులలో ప్రొటా కాల్ పాటించడం లేదని ఆయన ప్రశ్నించారు.. మా ఏరియాలో ప్రభుత్వ ప్రోగ్రాం జరిగితే మమ్మల్ని ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. మ మ్మల్ని ఎందుకు కౌన్సిలికి పిలుస్తున్నారు. మీ పార్టీ ఇంచార్జిలనే పిలుచుకోండి అని ఆ యన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు కోవూ రు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చి రెడ్డిపాళెం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్లు,వైస్ చైరర్సన్ పఠాన్ నస్రీన్,కో ఆప్షన్ మెంబర్లు, మున్సిఫల్ సిబ్బంది పాల్గోన్నారు.



## సర్వేపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయి గౌరవం



**తోటపల్లి గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త ;**మండల సహాయ గణాంకాధికారి రాంప్రసాద్ ఎన్నికల విధుల్లో చేసిన ఉత్తమ సేవలకు రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక గౌరవానికి ఎంపికయ్యారు. ఓటరు జాబితా పర్యవేక్షకుడిగా సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ గౌరవం లభించింది. రాష్ట్రంలోని నూట డెబ్బై ఐదు నియోజకవర్గాల్లో కేవలం నాలుగు నియోజకవర్గాలకు మాత్రమే ఈ గౌరవం దక్కగా, అందులో సర్వేపల్లి నియోజకవర్గం ఒకటిగా నిలవడం విశేషం. ఈ నెల ఇరవై ఐదున విజయవాడలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందజేయనున్నారు. రాంప్రసాద్ గతంలో ఎన్నికల నిర్వహణ, యంత్రాల సిద్ధం, ఓట్ల లెక్కింపు, ఓటరు స్థాయి అధికారులు మరియు ప్రతినిధులకు శిక్షణ వంటి పలు అంశాల్లో కీలకంగా పనిచేశారు. సర్వేపల్లి తో పాటు వెంకటగిరి, నెల్లూరు గ్రామీణ, కోవూరు నియోజకవర్గాల్లో శిక్షణ బాధ్యతలు నిర్వహించి అధికారుల ప్రశంసలు పొందారు. రాష్ట్ర స్థాయిలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన ఉద్యోగికి ఈ గౌరవం రావడం పట్ల పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సుధీర్ బాబు, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర రావు, పరిపాలనా అధికారి లక్ష్మణ్ కుమార్, డీటీకే శివయ్య తదితరులు రాంప్రసాద్‌ను అభినందించారు.

## చెరువుల వేలంపాట పారదర్శకంగా ఉండాలి



**అనుమసముద్రంపేట, జనవరి24 ,ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలోని అనుమసముద్రం గ్రామ పరిధిలోని అనుమసముద్రం చెరువు, తెల్లపాడు చెరువుల వేలం పాటలను గ్రామ ప్రజలందరికీ తెలి సేలా దండోరా వేయించి పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని జన సేన పార్టీ ఏఎస్‌పేట మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా శనివారం పంచాయతీ సెక్రటరీకి ,ఎంపిడిఒ కు, డిఎల్‌డిఒకు అర్జీలు అందజేశారు. ఈసందర్భంగా అక్బర్‌బాషా మాట్లాడుతూ అనుమసముద్రం గ్రామంలోని చెరువులు గ్రామ ప్రజల సమిష్టి ఆస్తులని కానీ గతంలో చెరువుల వేలంపాటలు గ్రామ ప్రజలకు సరైన సమాచారం ఇవ్వకఉండా కొందరికే తెలిసేవిధంగా నిర్వహించారనే ఆరోపణలున్నాయి. గతంలో ఒక చెరువు వేలం సుమారు 7లక్షల రూపాయలకు మాత్రమే వెళ్ళిందని ఈసారి దండోరా వేసి పారదర్శకంగా వేలి నిర్వహిస్తే గ్రామానికి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.గ్రామంలో దండోరా వేయించి వేలం తేదీ, సమయం, షరతులు ముందుగానేప్రకటిస్తే ప్రతి గ్రామస్తుడికి సమాన అవకాశం కలుగుతుందని, ఎలాంటి అనుమానాలు , ఆరోపణలకు తావు లేకుండా ఉంటుందని, ఎలాంటి అనుమానాలు , ఆరోపణలకు తావులేకుండా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఎప్పుడూ పారదర్శక పాలన - ప్రజలకు న్యాయం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతుందన్నారు. ఈసారి కూడా అదేవిధంగా చెరువుల వేలం పాటలు నిర్వహించాలని అధికారులను కోరారు. అధికారులు స్పందించకపోతే గ్రామ ప్రజల తరపున ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాడి భానుకిరణ్, యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరుశాతం ఫలితాలు సాధించాలి



**- రాష్ట్ర బిసి గురుకుల పాఠశాలల కార్యదర్శి మాధవీలత**

**కోట, జనవరి 24 ప్రభాతవార్త :** 10వ తరగతి, ఇంటర్మీడియల్‌లో బీసీ గురుకుల పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలని రాష్ట్ర బిసి గురుకుల పాఠశాలల కార్యదర్శి మాధవీలత కోరారు. శనివారం కోటలోని బిసి గురుకుల పాఠశాలలో ఆమె ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే వందరోజుల ప్రణాళికలు అమలు చేస్తున్నారని, ప్రభుత్వం అందుకు అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటివరకు విద్యార్థులను గ్రేడ్లుగా విభజించారని, దిగువ ఉన్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా తాజాగా గ్రేడ్లకు బదులు (నక్షత్రాలు పేరుతో) చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మార్కుల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి ఎ, బి, సి, డి గ్రేడ్లు విభజించే వారని, డి గ్రేడ్‌లో ఉన్న వారు ఉత్తీర్ణత సాధించేలా చదివించేవారని తెలిపారు. ఈ గ్రేడ్లు విధానంతో విద్యార్థుల్లో ఆత్మన్యూనత భావం ఏర్పడిందన్నారు. దీంతో 60 మార్కులు పైన వచ్చిన వారిని షైనింగ్ స్టార్‌గా, 60 కన్నా తక్కువ మార్కులు వచ్చే వారిని రైజింగ్ స్టార్‌గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రభుత్వం అవార్డులు ప్రదానం చేస్తుందని తెలిపారు. ఒక్కో మండలానికి ఐదు నుంచి ఆరుగురు విద్యార్థులకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఇలా ఎంపికైన వారికి రూ.20 వేలు నగదుతో పాటు ధ్రువీకరణ పత్రం అందజేస్తారన్నారు. అందుకు ఇప్పటి నుంచే విద్యార్థులు కష్టపడి చదివి తమ ప్రతిభాపాటవాలు చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీహెచ్ రామకృష్ణారెడ్డి వర్ధంతి



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 24, ప్రభాతవార్త :** నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శివారెడ్డి వంశీధర్‌రెడ్డి అధ్యక్షనత శనివారం స్వర్గీయ సీహెచ్ రామకృ ష్ణారెడ్డి 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రామకృష్ణారెడ్డి పార్టీకి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఆయన చేసిన సేవలతో పార్టీలోని అందరి మనసుల్లో చెరగని ముద్ర వేశారని వెల్లడించారు. వారిని ఎప్పటికి మరువలేమన్నారు. ఈ సందర్భంగా వీఆర్‌సీ దగ్గర గల ముత్తుకూరు బస్టాండ్ సెంటర్, అరుణాలచలం వీధి, శెట్టిగుంట రోడ్డు, నవాబుపేట, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, కేవీఆర్ పెట్రోల్ బంకు సెంటర్, కొత్తూరు, వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రబోలు రాజేష్, కందికట్ల రాజేశ్వరమ్మ, యకసిరి ఫణిరాజు, ఓబీసీ వెంకటేశ్వర్లు, మాదాల వెంకటేశ్వర్లు, లాల్ ఖాజా మస్తాన్, ప్రసన్నమ్మ, చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఓబీసీ, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సెంటర్లలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికులకు మాన్‌ధన్ పెన్షన్ పథకాలపై అవగాహన



**తోటపల్లి గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో అసంఘటిత కార్మికులు, చిరు వ్యా పారులకు మాన్‌ధన్ పెన్షన్ పథకాలపై అవగాహన కార్య క్రమాన్ని నెల్లూరు కార్మిక శాఖ సహాయ కమిషనర్ షేక్ గౌస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల అర్హులైన కార్మికులు, చిరు వ్యాపారులు ఈ పథకాల్లో చేరవచ్చని తెలిపారు. వయస్సును బట్టి నెలవారీ ప్రీమియం చెల్లిస్తే, 60 సంవత్సరాలు పూర్తైన అనంతరం జీవితకాలం నెలకు రూ.3000 పెన్షన్ లభిస్తుందని చెప్పారు. లబ్ధిదారులు చెల్లించే మొత్తానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం కూడా పెన్షన్ నిధికి జమ చేస్తుందని వివరించారు. వ్యవసాయ, నిర్మాణ, చేతివృత్తులు, స్వయం ఉపాధి, సేవా, రవాణా రంగాలలో పనిచేసే కార్మికులు, అలాగే చిరు వ్యాపారులు ఈ పథకాలకు అర్హులని తెలిపారు. నమోదు కోసం మీ సేవ కేంద్రాలు, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబరు తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు, కార్మిక శాఖ అధికారులు, సహాయ లేబర్ ఆఫీసర్ కె.రామారావు, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల సిబ్బంది పాల్గొన్నారు

## రైతుల కోసమే పశు ఆరోగ్య శిబిరాలు డాక్టర్ ప్రీతి



**విడవలూరు,జనవరి24 ప్రభాతవార్త:** మండలం ముదివర్తి గ్రామంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశు ఆరోగ్య శిబిరం డాక్టర్. ప్రీతి సాలోమోన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిబిరాల్లో పాడి పశువులకు, గొర్రెలకు ,కోళ్లకు వ్యాధి నిరోధిక టీకాలు వేయడం జరుగుతుందని ప్రతి రైతు వినియోగించు కోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రైతులతో మాట్లాడుతూ పశువులు, గొర్రెలు,మేకలు, లేగ దూడలు నట్టల నివారణ మందును ఉచితంగా రైతులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ కృష్ణంరాజు, ఎల్ ఎస్ ఏ ఎస్.కె షరీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## వేరుశనగ పొలాలను సందర్శించిన ఏడిఏ



**విడవలూరు, జనవరి 24 ప్రభాతవార్త:** మండలంలోని ముదివర్తి గ్రామం గాంధీనగర్ పరిధి నందు వేరుశనగ పొలాలను కోవూరు ఏడీఏ అనిత సందర్శించారు.రైతులకు ఎన్ఎంఈఓ ఓ ఎస్ వాల్యూ క్లస్టర్ చైన్ పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు. ఈ సందర్భంగా రైతులకు వేరుశనగ పంటలో లింగాకర్షక బుట్టలను అమర్చి వాటి యొక్క ఉపయోగాన్ని గురించి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వేప గింజల కషాయం యొక్క తయారీ విధానం వివరించి దాని యొక్క ఉపయోగాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది.వేరుసెనగ పంట లో నెమటోడ్స్ నివారణకు రైతులు తప్పనిసరిగా ఎర పంటలుగా ఆముదము, బంతి మొక్కలను వేసుకోవాలని మరియు జీవన ఎరువులైన ట్రైకోడెర్మా వీరిడే మరియు ఫాసిలోమైసిస్ ను పశువుల ఎరువులో కలుపుకొని ఉపయోగించుకోవాలి. రైతులకు 50 సబ్సిడీ పైన వేప గింజల కషాయాన్ని పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ సిహెచ్ శ్రీలక్ష్మి, వి ఏ ఏ వెన్నెల, సాయి లక్ష్మి స్థానిక నాయకులు షేక్.రఫీ సొసైటీ చైర్మన్ రాజయ్య తదితరులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగూరు రమాదేవి



**నెల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు నగరంలోని మూలాపేటలో ఉన్న తెలుగు సెకండ్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన పరిశుద్ధ వివాహ వేడుకకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలో నూతన వధూవరులైన శ్రావ్య సుధా-అవినాష్ దంపతులను ఆమె ఆశీర్వదించారు. వధూవరులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మంత్రి సతీమణి రాకతో చర్చి ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. వివాహానికి వచ్చిన వారు ఆమెతో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. వధూవరుల కుటుంబ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చి, నూతన దంపతులకు ఆశీర్వాదం అందించడంపై రమాదేవికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలో పలువురు స్థానిక ప్రముఖులు, క్రైస్తవ మత పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విక్రమ్‌నగర్ సేవా కమిటీ సభ్యులు మెయిన్ రోడ్డు వద్ద వారి సొంత నిధులతో గుంతలు పూడ్చారు



**నెల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త - వైద్యం :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రూరల్ నియోజకవర్గం 26వ వార్డు విక్రమ్ నగర్ నివాసులు సేవా కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, పుల్లిపాయల శంకరయ్య, చెంచు రామానాయుడు, వెంకటేశ్వర్లు, రాము, దశరధరామిరెడ్డి, తిరుపతి తదితరులు విక్రమ్ నగర్ నందు ఎట్రన్స్ నందు గ్యాస్ పైపు లైను 3 నెలల క్రితం తవ్వి గుంతలు చేసి వెళ్ళారు. నేటి వరకు ఆ యొక్క గుంతలు పూడ్చనందున పై సేవా కమిటీ సభ్యులు వారి సొంత నిధులతో జేసీబీని ఏర్పాటు చేసి గుంతలు పూడ్చడమైంది. ఎట్రన్స్ నందు చెత్త చెదారం, ఇక్కడ ఆటోవాళ్ళు మధ్యాహ్న సమయంలో భోజనాలు చేసి చెత్త, బాటిల్స్ వేయుచున్నారని విక్రమ్‌నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గాడిద మృతదేహంతో భరించలేని దుర్గంధం



**బిట్రగుంట జనవరి 24 ప్రభాతవార్త :** బోగోలు బజారు నుండి ఇబ్రహీంపేటకు వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు మార్గ మధ్యలో ఓ గాడిద చనిపోయి ఉంది, దీంతో ఈ ప్రాంతమంతా దుర్వాసన వెదజ ల్లుతోంది. తక్షణమే పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి ఈ దుర్వాసన నుండి విముక్తి కలిగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు .

## సర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రకు ప్రజలు సహకరించాలి



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** గ్రామాలు పూర్తిస్థాయిలో స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ ఎంపీడీవో సురేష్ అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారం ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్ ద్వారా తడిచెత్త పొడి చెత్త రూపంలో వేరువేరుగా అందించాలన్నరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆఫీస్ సబార్డినేట్‌లు, డ్వామా ఉద్యోగులు ఉన్నారు.

## రైతులు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** ప్రభుత్వం పాడి రైతుల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న పశు వైద్య శిబిరాలను వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని వేగూరు పశు వైద్యులు డాక్టర్ సుష్మ అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం , మోడేగుంట గ్రామాల్లో శనివారం పశు సంవర్ధక శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు దాసరి మురళి, శ్రీధర్‌నాయుడులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి మంచి అవకాశాలను రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా పశు భీమాపై కూడా వారు అవగాహన చేసుకుంటే అది వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## నిర్మాణాలు పూర్తయినా ప్రారంబానికి నోచుకోని ప్రభుత్వ భవనాలు

### ..అద్దె రూపంలో లక్షలాది రూపాయిల ప్రభుత్వ ధనం వృధా



**రాపూరు,జనవరి24ప్రభాతవార్త :** కోట్లాది రూపాయిల ప్రభుత్వ ధనం వెచ్చించి ప్రభుత్వ కార్యలయాలు నిర్మించినప్పటికి అవి ప్రారంబానికి నోచుకోక ఆ కార్యలయాలు అద్దె భవనాలలోనే కొనసాగుతున్న దుస్థితి రాపూరు మండలంలో నెలకొంది. 2020వ సంవత్సరంలో రూ. 2 కోట్ల 20 లక్షల జిల్లా కలెక్టర్ నిధులతో రాపూరులో తహశిల్దార్ కార్యలయం, ఉప ఖజానా కార్యలయం, సబ్ రిజిస్టార్ కార్యలయాల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంది. దీంతో 2022లో ఈ కార్యలయాల నిర్మాణా పనులు మొదలు పెట్టారు.అప్పట్లో ప్రజలకు అందుబాటులో వుండే విదంగా తహశిల్దార్ కార్యలయం యంపీడీఓ కార్యలయ భవన పై బాగంలో ఏర్పాటు చేశారు.ఉప ఖజానా కార్యలయం,సబ్ రిజిస్టార్ కార్యలయాలు మాత్రం రాపూరులోని పెద్ద చర్చి ప్రాంగణంలో ప్రవేటు భవనాలలో అద్దెకు ఏర్పాటు చేశారు. 2024 చివరినాటికి ఈ మూడు భవన నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్దమైనాయి. భవన నిర్మాణాలు పూర్తయ్యి దాదావు ఏడాది కాలం పూర్తి కావస్తున్నప్పటికి ఈ భవనాలను ప్రారంబించలేదు. దీంతో సబ్ రిజిస్టార్ కార్యలయం, ఉప ఖజానా కార్యలయాలు ఇరుకు,ఇరుకు అద్దె భవనాలలోనే నడుస్తున్నాయి.వీటికి అద్దె రూపంలో నెల,నెలా వెలాది రూపాయిల ప్రభుత్వ ధనం గత ఏడాదిన్నర కాలంగా వృదా అవుతుంది.ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ,జిల్లా ఖజానా,జిల్లా సబ్ రిజిస్టార్ ఉన్నతాధికారులు స్పందించిత్వరితగతిన ఈ ప్రభుత్వ కార్యలయాలు ప్రారంబించాలని ప్రజలు కోరుతు న్నారు. తద్వారా ప్రతి నెలా వేలాది రూపాయిల ప్రభుత్వ ధనం కూడా ఆదా అవుతుందని వారు అంటున్నారు.

## డైట్ లెక్చరర్చఛచే స్కూల్ కాంప్లెక్స్ సమావేశం తనిఖీ



**బిట్రగుంట జనవరి 24 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిట్రగుంట క్లస్టర్ కాంప్లెక్స్ ను ప్రభుత్వ డైట్ పల్లిపాడు లెక్చరర్ ఎస్. హరి బాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉపాధ్యాయ లకు పలు, సలహాలు, చూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ నరసింహ రావు, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ ,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ పాల్గొన్నారు

## ఎంపీడీవో చే ఉన్నత పాఠశాల తనిఖీ



బిట్రగుంట జనవరి 24 ప్రభాతవార్త బోగోలు మండలం పాత బిట్రగుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన వందరోజుల ప్రోగ్రాం ని ఆయన సమీక్షించారు. అనంతరం దాత రావి విజయ్ కుమార్ ఏర్పాటుచేసిన స్నాక్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కోట్ల రూపాయలతో కోడిపందాలు

### ఇతర రాష్ట్రాల నుండి జూదరులు వందల సంఖ్యలో వాహనాలు

### జూదరులకు అన్ని ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

**విడవలూరు, జనవరి 24 ప్రభాతవార్త** : మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామం కెనాల్ పరిధిలో ఇతర రాష్ట్రాల జూదరులకు భారీ స్థాయిలో కోళ్ల పందాలు నిర్వహణ.ముందుగానే కోళ్ల పందాలు జరుగుతాయని సమాచారం నిర్వాహకులు తెలపడంతో కోట్ల రూపాయలు పందాలతో పందెం కోళ్లను బరిలోకి దించారు. ఊటుకూరు పెద్ద పాలెం గ్రామంలో భారీ స్థాయిలో కోళ్ల పందాలను ఏర్పాటు చేయడం జిల్లా నుండి ఇతర రాష్ట్రాల వరకు పేరు పొందడంతో ఆ ప్రాంత జూదరులకు కోవూరు నియోజకవర్గం చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ కోళ్ల పందాల నిర్వహణ ఇంత బరితెగించి జరుపుతున్నారంటే పరిపాలకులకు,అధికారులకు తెలియదా.. లేక తెలిసి కూడా తెలియనట్టు ఉన్నారా.. ఈ విషయమై ప్రజల్లో పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా యంత్రాంగం ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కోళ్ల పందాల నిర్వాహక్కులపై ఎలాంటి చర్యలు చేపడతారా వేచి ఉండాల్సిందే.

